అభివృద్ధి కొనసాగాలంటే జగనే సీఎం కావాలి

ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజద్‌బాషా

కడప కార్పొరేషన్ : కడప నగరాభివృద్ధి కొనసాగాలంటే మళ్లీ వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలని ఉప ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ కడప నియోజకవర్గ అభ్యర్థి ఎస్‌బి.అంజద్‌బాషా అన్నారు. స్థానిక 42వ డివిజన్‌లోని రవీంద్రనగర్, నబీకోట ప్రాంతాల్లో ఎమ్మెల్సీ ఎంవీ.రామచంద్రారెడ్డి, టీటీడీ బోర్డు సభ్యులు మాసీమబాబుతో కలిసి మంగళవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నబీకోటలో ఎన్నికల ప్రచారానికి వచ్చిన ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్సీలకు వైఎస్సార్‌సీపీ నేత జిల్లా జగదీశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. అనంతరం డిప్యూటీ సీఎం మీడియాతో మాట్లాడుతూ తన సుదీర్ఘ పాదయాత్రలో ప్రజల కష్టాలు, కన్నీళ్లు కళ్లారా చూసిన వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి వాటిని తీర్చేందుకు నవరత్నాల పేరుతో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి, ఇంటి వద్దకే వాటిని అందజేశారన్నారు. టీడీపీ ప్రభుత్వంలో కడప నగరాభివృద్ధికి నయాపైసా ఇచ్చిన పాపాన పోలేదని, వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత రూ.2400 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. రహదారులను విస్తరించి, కూడళ్లను అందంగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. కార్మికులు, కర్షకులు, రైతులు, విద్యార్థులు, యువజనులు ఇలా ప్రతి వర్గానికి మేలు చేసిన జగనన్నను మళ్లీ సీఎం చేసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో చల్లా రాజశేఖర్, పి.జయచంద్రారెడ్డి, షఫీ, దేవిరెడ్డి ఆదిత్య, రమేష్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, రామక్రిష్ణారెడ్డి, తోటక్రిష్ణ, రహీం, రత్నకుమారి, పత్తిరాజేశ్వరి, టీపీ.వెంకట సుబ్బమ్మ, బి.మరియలు, నారాయణమ్మ, రామలక్షుమ్మ పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో కరపత్రాలను అందజేస్తున్న డిప్యూటీ సీఎం అంజద్‌బాషా, టీటీడీ బోర్డు సభ్యులు మాసీమ బాబు



ఎన్నికల ప్రచారానికి వచ్చిన డిప్యూటీ సీఎం, ఎమ్మెల్సీ, టీటీడీ బోర్డు మెంబర్‌లను ఘనంగా సన్మానిస్తున్న వైఎస్సార్‌సీపీ నేత జిల్లా జగదీశ్వర్‌రెడ్డి

నేడు నామినేషన్

వైఎస్సార్‌సీపీ కడప అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థిగా తాను బుధవారం ఉదయం 11.30 గంటలకు నామినేషన్ వేయనున్నట్లు డిప్యూటీ సీఎం అంజద్ బాషా తెలిపారు. నాయకులు, కార్యకర్తలు, కార్పొరేటర్లు, డివిజన్ ఇన్‌చార్జులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, సభ్యులు పెద్ద ఎత్తున హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కాగా 9.30 గంటలకు డిప్యూటీ సీఎం నివాసం నుంచి ర్యాలీ ప్రారంభమవుతుందని తెలిపారు.

వైఎస్సార్‌సీపీ విజయానికి కృషి

జిల్లాలోని బేడ, బుడగ జంగాలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని బేడ, బుడగ జంగం హక్కుల పోరాట సమితి నాయకులు పస్తం అంజి కోరారు. స్థానిక బుడగజంగం కాలనీలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులైన పస్తం అంజిని బేడ, బుడగ జంగాల నాయకులు, ప్రజలు గజమాలలు వేసి, శాలువాలు కప్పి మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అంజి మాట్లాడుతూ అణగారిన కులాలకు న్యాయం జరగాలంటే జగనన్న మళ్లీ సీఎం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో బేడ, బుడగజంగం నాయకులు సి.పెంటయ్య, శ్రీను, డి.శంకర్, పెద్ద వెంకటయ్య, వినోద్, డి.రాముడు, సాలప్ప, రాజశేఖర్, జమ్మయ్య, వెంకటయ్య, ఆంజనేయులు, వెంకటయ్య, పెద్దన్న పాల్గొన్నారు.

జోరుగా ఎన్నికల ప్రచారం

ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి జగనన్నను మళ్లీ సీఎం చేయాలని ఆ పార్టీ నాయకులు విజ్ఞప్తి చేశారు. స్థానిక 30వ డివిజన్‌లోని పాలెం పాపయ్య వీధిలో గల్ఫ్ కన్వీనర్ బీహెచ్.ఇలియాస్, ఎన్ఆర్ఐలు మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇలియాస్ మాట్లాడుతూ అతి భయంకరమైన కరోనాతో ప్రపంచదేశాల్లో ప్రజల జీవితాలు కకావికలం అయినా ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు ఆపలేదన్నారు. ఎంపీ వైఎస్.అవినాష్‌రెడ్డిని, కడప ఎమ్మెల్యేగా అంజద్‌బాషాను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో షేక్ అన్సర్ బాషా, షఫీ, షా హుస్సేన్, మజర్ ఖాన్, మల్లికార్జునరెడ్డి, ఎస్ఎం ఇలాహి, సాదిక్, షరీఫ్, ఇనాయత్, ఫైరోజ్, అన్సర్, జావెద్, షబ్బీర్, సద్దాం పాల్గొన్నారు.

జగన్‌ను ఆశీర్వదించేందుకు ప్రజలు సిద్ధం

రాష్ట్రంలో వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ఆశీర్వదించేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని మాజీ మున్సిపల్ ఛైర్మెన్ హరీంద్రనాథ్ అన్నారు. 35వ డివిజన్‌లోని సంఘం పేట, నకాష్, కాపుగడ్డ ప్రాంతాల్లో మంగళవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ మేలు జరిగేలా వైఎస్ జగన్ పాలన సాగిందన్నారు. ఈ కార్యక్రమంలోఎస్‌ఏ షంషీర్, సరి శివప్రసాద్, తోటక్రిష్ణ, శివకేశవ, రామక్రిష్ణ, శ్రీరాములు, స్వర్ణకుమారి పాల్గొన్నారు.



వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పస్తం అంజిని సన్మానిస్తున్న బుడగ జంగం నాయకులు



పాలెం పాపయ్య వీధిలో ప్రచారం నిర్వహిస్తున్న బీహెచ్.ఇలియాస్, ఎన్ఆర్ఐలు



నకాష్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మాజీ మున్సిపల్ ఛైర్మెన్ హరీంద్రనాథ్ తదితరులు

సమాజ సేవే లక్ష్యం!

విద్యార్థి దశ నుంచే సమాజం పట్ల బాధ్యతతో వ్యవహరించేలా శిక్షణ ఇచ్చే సేవాసంస్థ 'భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్'. విద్యార్థినుల్లో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, జాతీయ సమైక్యత అలవరిచేందుకు ఈ సంస్థ కృషి చేస్తోంది. ఈ నేపథ్యంలో కడప నగరం శంకరాపురంలోని భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్రాంతీయ కార్యాలయంలో గైడ్స్ (బాలికలకు) త్రితీయ సోపాన్ టెస్టింగ్ క్యాంపు ఉత్సాహంగా కొనసాగుతోంది.

నేటితో ముగియనున్న భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణ శిబిరం

కడప స్పోర్ట్స్ : కడప నగరంలోని భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్రాంతీయ కార్యాలయంలో ఈ నెల 20వ తేదీ నుంచి త్రితీయ సోపాన్ టెస్టింగ్ క్యాంపు ప్రారంభమైంది. జిల్లాలోని పలు పాఠశాలలు, స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్స్‌కు సంబంధించిన గైడ్స్ ఈ క్యాంపులో ఉత్సాహంగా పాల్గొన్నారు. రెసిడెన్షియల్ విధానంలో ఈ నెల 24వ తేదీ వరకు జరిగే ఈ శిబిరంలో ఉదయం నుంచి రాత్రి వరకు వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రవేశ్, ప్రథమ్ సోపాన్, ద్వితీయ సోపాన్, త్రితీయ సోపాన్‌లకు సంబంధించిన కోర్సులను నేర్పుతారు.

నేర్పే అంశాలు..

పాఠశాల స్థాయి నుంచే సమాజంపై అవగాహన, నాయకత్వ లక్షణాలు, ఆటపాటలతో కూడిన శిక్షణ అంశాల మూలంగా పిల్లల్లో సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం ఏర్పడుతుంది. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఎంతటి ప్రతికూల పరిస్థితులనైనా ఎదుర్కొనే ఆత్మస్థైర్యం వారి సొంతమవుతుంది. శారీరక ధృడత్వం మరియు బహిరంగ కార్యకలాపాలను ప్రోత్సహించడం, జీవననైపుణ్యాలను నేర్చుకోవడం, సమాజ సేవాభావాన్ని పెంపొందించడం, వ్యక్తిగత వృద్ధికి అవకాశాలను అందించడం శిక్షణలో నేర్పిస్తారు.



యోగ శిక్షణలో బాలికలు

అంతర్జాతీయ క్యాంపు పూర్తి చేశాను..



భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో చేరడం గర్వంగా భావిస్తాను. ఇప్పటి వరకు పలు క్యాంపులతో పాటు కర్నాటకలో 2022లో నిర్వహించిన ఇంటర్నేషనల్ కల్చరల్ జంబూరీ క్యాంపులో పాల్గొన్నాను. త్రితీయ సోపాన్ క్యాంపు బాగుంది.

- స్ఫూర్తి, గైడ్ విద్యార్థిని, జెడ్పీహెచ్ఎస్, కమలకూరు

క్యాంపులో పాల్గొనడం సంతోషంగా ఉంది..



త్రితీయ సోపాన్ టెస్టింగ్ క్యాంపులో పాల్గొనే అవకాశం రావడం సంతోషంగా ఉంది. ప్రవేశ్, ప్రథమ్, ద్వితీయ, త్రితీయ సోపాన్‌లకు సంబంధించిన కోర్సుల వివరాలు శిక్షణలో నేర్పుతున్నారు. కొత్త విషయాలు తెలుసుకునే అవకాశం లభించింది.

- అక్షయ, గైడ్ విద్యార్థిని, జెడ్పీహెచ్ఎస్, మైదుకూరు

అడ్వెంచర్ క్యాంపులు పూర్తిచేశాను..



రాజస్థాన్‌లో నిర్వహించిన అడ్వెంచర్ క్యాంపును పూర్తిచేశాను. అదే విధంగా గ్లోబల్ విలేజ్‌లో నిర్వహించిన 18వ నేషనల్ జంబోరిలో పాల్గొన్నాను. నా క్యాంపు అనుభవాలను తోటి గైడ్స్‌కు తెలియజేస్తున్నాను.

- సాయిలిఖిత, జెడ్పీహైస్కూల్, చెమ్ముమియాపేట, కడప

ఐదురోజుల పాటు రెసిడెన్షియల్ శిక్షణ..



ఈనెల 20 నుంచి 24వ తేదీ వరకు కడప నగరంలోని భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్రాంతీయ శిక్షణ కేంద్రంలో త్రితీయ సోపాన్ టెస్టింగ్ క్యాంపు నిర్వహిస్తున్నాం. రాష్ట్ర సంఘం నుంచి లీడర్ ఆఫ్ ది కోర్సు, ఆర్గనైజింగ్ కమిషనర్ విచ్చేసి క్యాంపు పర్యవేక్షిస్తున్నారు.

- ప్రమీలదేవి, గైడ్ కెప్టెన్, క్యాంపు నిర్వాహకులు, కడప

సేవాభావాన్ని పెంపొందించడమే లక్ష్యం..



విద్యార్థి దశ నుంచే సమాజం పట్ల సేవాభావాన్ని పెంపొందించడమే భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ లక్ష్యం. ఇందులో భాగంగా నిర్వహిస్తున్న క్యాంపులో ఒక్కో ప్రత్యేక అంశంపై సమగ్రంగా శిక్షణ ఇస్తున్నాం. ఆరోగ్యం, ప్రథమ చికిత్స, పరిశుభ్రత, టీంవర్క్, తదితర అంశాలపై శిక్షణ ఇస్తున్నాం.

- శకుంతల, లీడర్ ఆఫ్ కోర్సు, విజయవాడ

పది ఫలితాల్లో ప్రైవేటు పాఠశాలలు భళా



విద్యార్థులతో గురుకుల విద్యాపీఠం యాజమాన్యం

కడప ఎడ్యుకేషన్ : పదో తరగతి ఫలితాల్లో ప్రై వేట్ విద్యా సంస్థల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. కడప నగరం ఎన్‌జీవీలో కాలనీలోని గురుకుల విద్యాపీఠల్ హైస్కూల్ విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల చైర్మెన్ వెంకటేశ్వర్లు తెలిపారు. పాఠశాల విద్యార్థులు మాధురి 584, దీపిక 583, సుస్మమ్ 583, దీక్షితా రెడ్డి 582 మార్కులు సాధించారు. పాఠశాల సీఈఓ వివేకానంద, ప్రిన్సిసల్ మునిచంద్ర, వైస్ ప్రిన్సిపాల్ నరసింహులు అభినందించారు.

ఆశ్రమ్ అకృతి బధిరుల పాఠశాలలో..



విద్యార్థులతో ఆశ్రమ్ ఆకృతి యాజమాన్యం

కడప ద్వారకా నగర్‌లోని ఆశ్రమ్ అకృతి బధిరుల విద్యార్థులు పదిలో అత్యుత్తమ మార్కులు సాధించనట్లు పాఠశాల పౌండర్ డిపికె.బాబు, అకడమిక్ డైరెక్టర్ శశికళలు తెలిపారు. విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ స్వర్ణసునీత, ఉపాధ్యాయులు అభినందించారు.

శ్రీభాష్యం ఫలితాల్లో విజయకేతనం..



ప్రతిభ చూపిన వారితో శ్రీబాష్యం యాజమాన్యం, ఉపాధ్యాయులు

కడప నగరంలోని శ్రీ భాష్యం పబ్లిక్ స్కూల్ విద్యార్థులు పదిలో అత్యుత్తమ మార్కులు సాధించారని పాఠశాల ప్రిన్సిపల్ వారణాసి, నాగసుబ్బారెడ్డిలు తెలిపారు. ఇందులో రోహిత్‌యాదవ్ 594,పూజితారెడ్డి 590, వేదశ్రీరెడ్డి 585, ఫోజియా 579 మార్కులను సాధించినట్లు తెలిపారు. 20 మంది విద్యార్థులు 500కు పైన మార్కులు సాధించినట్లు తెలిపారు.

లిటిల్ ఫ్లవర్ స్కూల్



లిటిల్ ఫ్లవర్ స్కూల్లో విద్యార్థిని అభినందిస్తున్న చైర్మెన్ చంద్రమౌళిరెడ్డి, డైరెక్టర్ రాజారెడ్డిలు

కడప హౌసింగ్‌బోర్డులోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ విద్యార్థులు నాగహరణి 586, పావని 573, పోషిత్‌కుమార్‌రెడ్డి 564 మార్కులు సాధించినట్లు పాఠశాల చైర్మెన్ చంద్రమౌళిరెడ్డి, డైరెక్టర్ రాజారెడ్డి, ప్రిన్సిపల్ భాస్కర్‌రెడ్డి తెలిపారు.

హెలెన్ క్లైర్ విద్యార్థులు

కడప నగర శివారులోని రామాంజనేయపురంలోని హెలెన్ కెల్లర్ బధిరుల ఉన్నత పాఠశాలలో ఆరుగురు పది పరీక్షలు రాయగా అందరు విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు కరస్పాండెంట్ దౌలత్‌ఖాన్, ప్రిన్సిపల్ మసూదబేగం తెలిపారు.



షరీఫ్



అనుష

జీఎంఆర్ విద్యార్థుల ప్రభంజనం..



జ్యోతిర్మయి 588



గంగా సతీష్‌రెడ్డి 575



తేజస్విని 574

కడప జీఎంఆర్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు మార్కుల ప్రభంజనాన్ని సృష్టించారు. ఇందులో జోతిర్మయి 588, గంగా సతీష్‌రెడ్డి 575, తేజస్విని 574, సహస్రరెడ్డి 567, వెంకట లోహిత 557, ఆశ్రిత 552 మార్కులు సాధించారు.

శ్రీవెంకటేశ్వర ఇంగ్లీస్ మీడియం హైస్కూల్



కరీమాఫిర్‌దోస్ 580



అఫ్‌రాతబ్‌సమ్ 575



నఫీషలీ 565

కడప నగరం రవీంద్ర నగర్‌లోని శ్రీ వెంకటేశ్వర ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు కరీమాఫిర్‌దోస్ 580, ఆఫ్రాతబ్‌సమ్ 575, నఫీషలీ 565 మార్కులు సాధించారు. వారిని కరస్పాండెంట్ భాగ్యమ్మ, పాఠశాల డైరెక్టర్ డాక్టర్ శశిధర్ అభినందించారు.

క్లుప్తంగా

త్రితీయ సోపాన్ టెస్టింగ్ క్యాంపు తనిఖీ



పది ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన స్కౌట్స్‌తో జి.భానుమూర్తిరాజు

వైవీయూ : భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సమాజానికి మంచి సేవలు అందించాలని భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ రాష్ట్ర కార్యదర్శి జి.భానుమూర్తిరాజు ఆకాంక్షించారు. కడప నగరం శంకరాపురంలోని భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్రాంతీయ శిక్షణ కేంద్రంలోని త్రితీయ సోపాన్ టెస్టింగ్ క్యాంపును ఆయన మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులకు నాయకత్వ లక్షణాలను పెంపొందించడంతో పాటు టీంవర్క్ అలవడుతుందన్నారు. అనంతరం పదో తరగతి ఫలితాల్లో 500పైగా మార్కులు సాధించిన 10 మంది స్కౌట్స్ విద్యార్థులను అధికారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో శకుంతల, ప్రమీలాదేవి, ఎం.లక్ష్మీకర్, చంద్రావతి, నిర్మల పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడికి ఘన సన్మానం



మహమ్మద్ ఆస్లాంను సన్మానిస్తున్న ఎంఈఓ పాలెం నారాయణ

కడప ఎడ్యుకేషన్ : 2023–24 విద్యా సంవత్సరంలో ఒక్క రోజు కూడా పాఠశాలకు సెలవు పెట్టని ఉపాధ్యాయుడు మహమ్మద్ ఆస్లాంను ఉపాధ్యాయులు, సిబ్బంది మంగళవారం ఘనంగా సన్మానించారు. కడప నగరం ఏఎస్ ఆర్ నగర్ ఉర్దూ మున్సిపల్ కార్పొరేషన్ ప్రాథమిక పాఠశాలలో పనిచేసే అసల్లాం ఒక్క రోజు కూడా సెలవు పెట్టకుండా 220 పని దినాలు విధులకు హాజరై పిల్లలకు బోధించారు. ఇందుకు అస్లాంను కడప ఎంఈఓ కార్యాలయంలో పాలెం నారాయణ, ఆఫీసు సిబ్బంది ఘనంగా సన్మానించారు.

పిల్లలకు మొబైల్ ఫోన్ అలవాటు చేయొద్దు



సమావేశంలో మాట్లాడుతున్న సాధిక్ అలీ

కడప ఎడ్యుకేషన్ : తల్లితండ్రులు తమ పిల్లలకు మొబైల్ ఫోన్ అలవాటు చేయవద్దని ఎస్‌టీయూ నగర అధ్యక్షుడు సాదిక్ అలీ అన్నారు. కడప నగరం వక్కలపేట మున్సిపల్ కార్పొరేషన్ ఉర్దూ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం స్కూల్ డే నిర్వహించారు. కార్యక్రమంలో సాదిక్ అలీ మాట్లాడుతూ చిన్న పిల్లలు ఎక్కువ సేపు సెల్‌ఫోన్‌ను చూడటం వల్ల మానసిక సమస్యలు వస్తాయన్నారు. టైం పాస్ కోసం సెల్‌ఫోన్‌ను అలవాటు చేస్తే వారు ఆన్‌లైన్ గేమ్స్‌కు అలవాటు పడతారన్నారు. ఈ కార్యక్రమంలో నజీముల్లా, సలీమ, గులాబ్ జాన్ తల్లితండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు



వైవీయూలో ఓ విభాగాన్ని పరిశీలిస్తున్న వీసీ ఆచార్య చింతా సుధాకర్

వైవీయూ : యోగి వేమన విశ్వవిద్యాలయంలోని పలు పరిపాలన విభాగాలను వైస్ చాన్సలర్ ఆచార్య చింతా సుధాకర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.

మంగళవారం సెల్ డైరెక్టర్, కాలేజ్ డెవలప్మెంట్ కౌన్సిల్ డీన్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ డైరెక్టర్, ప్రిన్సిపల్ కార్యాలయ పరిపాలన విభాగం, ఏపీజే అబ్దుల్ కలాం కేంద్ర గ్రంథాలయ ప్రాంగణంలోని డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ కార్యాలయాల్లో వీసీ ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. అటెండెన్స్, సీఎల్, స్టాక్ రిజిస్టర్లు పరిశీలించారు. ఉద్యోగులందరూ సమయపాలన పాటించాలని, పని వేళల్లో కనిపించకపోతే, క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. విధులకు సక్రమంగా హాజరుకాని ఉద్యోగులకు జీతాలు నిలిపివేస్తామని హెచ్చరించారు. ఉద్యోగులందరూ క్రమశిక్షణ, చిత్తశుద్ధి, సమయస్ఫూర్తి పాటిస్తూ యూనివర్సిటీకి మంచి పేరు తీసుకురావాలని

విజయదుర్గాలయంలో పౌర్ణమి పూజలు



విశేష అలంకారంలో విజయదుర్గమ్మ

కడప కల్చరల్ : కడప నగరంలోని విజయదుర్గాదేవి ఆలయంలో మంగళవారం పౌర్ణమి పూజలను నిర్వహించారు. తెల్లవారు జామున పుణ్యనదీ జలాలతో నింపిన తొమ్మిది కలశాలను ఆలయ నిర్వాహకులు దుర్గాప్రసాద్, వ్యవస్థాపకులు సుధా మల్లికార్జునరావు ఊరేగింపుగా తీసుకెళ్లారు. అనంతరం అమ్మవారి మూలమూర్తికి కలశాలలోని పవిత్ర జలంతో ప్రత్యేకంగా నవ కలశ స్నపనం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో చండీ హోమం నిర్వహించారు. అమ్మవారిని కసుల పండువగా అలంకరించారు. సాయంత్రం 108 మంది ముత్తయిదువులు 108 దీపాలను వెలిగించి అష్టోత్తర శత దీపాలంకార సేవ నిర్వహించారు. రాత్రి పల్లకీ సేవ జరిపారు. అంతకు ముందు రాహుకాల పూజలకు మహిళా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు.



ఆలయం చుట్టూ కలశాలతో ప్రదక్షిణ చేస్తున్న భక్తులు